Digital, tmedia.net.in
# టీ-మీడియా
tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5
GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN
సోమవారం 21/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## సౌదీపై హూతీల దాడి



### ⏭ పర్యటన మధ్యలోనే వైట్‌హౌస్‌కు ట్రంప్

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, ఢిల్లీ బ్యూరో :**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సౌదీ అరేబియా రాజధాని రియాద్?పై యెమెన్?కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు బాలిస్టిక్ క్షిపణితో దాడికి ప్రయత్నించడంతో ఇప్పుడు అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటాదనే ఉత్కంఠ నెలకొంది. హూతీలపై యెమెన్?లో సైనిక దాడులు చేపట్టే అవకాశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పరిశీలిస్తున్నట్లు స్థానికలు కథనాలు వెలువడ్డాయి. ఇదే సమయంలో ట్రంప్ క్యాంప్ డేవిడ్‌లో తన పర్యటనను కుదించుకుని షెడ్యూల్ కంటే ముందుగానే వైట్‌హౌస్‌కు తిరిగి రావడం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తోంది.
ఒకవైపు సెప్టెంబర్ 19న రియాద్‌పై హూతీలు బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారని సౌదీ చెప్పింది. మరోవైపు చర్చలు కోసం ఇరాన్ ఏడు షరతులు అంగీకరించాలని లేకపోతే యుద్ధం తప్పదని వార్నింగ్ ఇచ్చింది. ఈ పరిణామాల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్యాంప్ డేవిడ్ పర్యటనను కుదించుకుని శనివారం వైట్‌హౌస్‌కు తిరిగి వచ్చారు. ఆయన ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే తిరిగి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ట్రంప్ క్యాంప్ డేవిడ్ సమావేశంలో యెమెన్‌లో హూతీలపై దాడులకు సంబంధించిన సైనిక ఎంపికలను సమీక్షించినట్లు సీఎన్?ఎన్ జాతీయ భద్రతా విశ్లేషకుడు అలెక్స్ ప్లిట్సాస్ ఎక్స్?లో పేర్కొన్నారు. అయితే అమెరికా ప్రభుత్వం అధికారికంగా యెమెన్‌పై కొత్త దాడి నిర్ణయాన్ని ప్రకటించలేదు.

**బ్రిటన్ స్థావరం నుంచి అమెరికా బాంబర్ టేకాఫ్**

మరోవైపు బ్రిటన్‌లోని 'రాఫ్ ఫెయిర్‌ఫోర్డ్' బేస్ నుంచి అమెరికాకు చెందిన అత్యాధునిక బీ–1బీ బాంబర్ యుద్ధవిమానం బయలుదేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుత (మిగతా 5లో)

## సూపర్ ఎల్‌నినో ఎఫెక్ట్



### ⏭ 2 లక్షల హెక్టార్లలో తగ్గిన వరి సాగు

**టీ మీడియా ,సెప్టెంబర్ 20 , అమరావతి బ్యూరో :**
వాతావరణ మార్పుల వల్ల ఏపీ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. సూపర్ ఎల్?నినో దెబ్బకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్?లో వరి సాగు, విస్తీర్ణం దిగుబడులు గణనీయంగా తగ్గిపోతుండటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ, రాష్ట్ర గణాంకాల శాఖ తెలిపిన వివరాల ప్రకారం గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. గత సంవత్సరం ఖరీఫ్?లో 13.91 లక్షల హెక్టార్లలో సాగు కాగా 2026–26 వానా కాలంలో సుమారు 12.01 లక్షల హెక్టార్లకు పరిమితమైంది. అంటే దాదాపు 1.90 లక్షల హెక్టార్ల మేర తగ్గింది.రాష్ట్రంలో జూన్ 1 నుంచి సెప్టెంబర్ మధ్య సగటున 54.2 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోయాయి. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు పైర్లను కాపాడుకునేందుకు ఆయిల్ ఇంజిన్లతో చెరువులు, కాల్వలు, వాగులు, కుంటలు, బావుల ద్వారా నీటిని అందిస్తున్నారు. దీంతో వారు ఎకరానికి అదనంగా ఐదు వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

**ఏపీలో పండించే ప్రధాన వరి రకాలు**

ఉత్తర కోస్తా ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో ఎంటీయూ 1001 (విజేత), ఎంటీయూ 1010, ఎంటీయూ 7029 (స్వర్ణ), పూసా–677, మరియు ఆకాశావరి వంటి రకాలను సాగు చేస్తారు.
గోదావరి డెల్టా ప్రాంతాలైన తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాలో ఎంటీయూ 1061 (ఇంద్ర), ఎంటీయూ 1064 (అమర), ఎంటీయూ 1153 (చంద్ర), ఎంటీయూ 1156 (తరంగిణి), ఎంటీయూ 7029 (స్వర్ణ), ఎంటీయూ 1121 (శ్రీధృతి) వంటి రకాలను పండిస్తారు. ఇక్కడ రబీ సీజన్‌లో ఎంటీయూ 1121కి అధిక గిరాకీ ఉంటుంది.
కృష్ణా డెల్టా ప్రాంతాలైన కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాలో బీపీటీ 5204 (సాంబ మసూరి), బీపీటీ 3372 (ఒక కొత్త రకం), ఎంటీయూ1061, (మిగతా 3లో)

## నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువ



### ⏭ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**
బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్? నేతలు గత రెండు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హస్తం పార్టీ ప్రజాప్రతినిధులు రంగారెడ్డి జిల్లా అజీజ్‌నగర్‌లోని హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్? కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు.

**పేదలకు పంచాలి**

తాము ఫామ్‌హౌస్‌లోకి వెళ్లలేదని, ప్రజలకు తెలియజేయాలనే ఇక్కడికి వచ్చామని మల్లు రవి తెలిపారు. పేదల నుంచి అసైన్డ్ భూములను గుంజుకుని ఫామ్‌హౌస్‌లు కట్టారని, అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు.

**అప్పుల పాలు చేశారు**

11 జీవో నిబంధనలను తుంగలో తొక్కి ఫామ్‌హౌస్ నిర్మాణం చేపట్టారని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. 2004 ఎన్నికల అఫిడవిట్?లో లేని ఆస్తులు ఇప్పుడు ఉన్నట్టుండి ఎలా వచ్చాయని ప్రశించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల పాలనలో అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని అక్రమాలు జరిగాయో ప్రజలకు తెలియజేసేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. 450 ఎకరాలకు పైగా ఉన్న భూముల వివరాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

**భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారు**

నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులే ఎక్కువని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే భూముల పరిశీలనకు వచ్చామన్నారు. కేటీఆర్?కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయని ప్రశ్నించారు. హరీశ్?రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్?హౌస్ ఇప్పుడు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్? చేశారు. కేసీఆర్ ఫామ్?హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదని నిలదీశారు. ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారని ఆరోపించారు.

## ఆడపిల్లను వేధించే సాహసం చేస్తారా?



### ⏭ మరణ శాసనం రాసుకున్నట్లే : యోగి

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, ఢిల్లీ బ్యూరో :**
ఉత్తర్?ప్రదేశ్?లో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్? కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే (మిగతా 4లో)

## గాల్లో కలుస్తున్న ప్రాణాలు



### ⏭ ఓఆర్ఆర్ఎక్కితే దిగుతామన్న గ్యారెంటీ లేదు!

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**
అజాగ్రత్త, అతి వేగం, నిర్లక్ష్యం ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వరస ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్ (మిగతా 2లో)

## తెలంగాణ కాంగ్రెస్‌లో మార్పులు..

### ⏭ మూడు జిల్లాలకు కొత్త డీసీసీ అధ్యక్షులు

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో చేపట్టిన 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలోని మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డీసీసీ) నూతన అధ్యక్షులను నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఏఐసీసీ ఆమోదంతో వెలువడిన నూతన నియామక ఉత్తర్వులు**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నియామకాలను అధికారికంగా ప్రకటించారు. ఈ నూతన అధ్యక్షుల నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేందుకు ఈ మార్పులు



దోహదపడతాయని నాయకులు భావిస్తున్నారు.

**నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షుల వివరాలు**

ఈ తాజా నియామకాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత బాధ్యతలు చేపట్టనున్నారు. (మిగతా 2లో)

# గాల్లో కలుస్తున్న ప్రాణాలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్? స్టేషన్ల పరిధుల్లో ఓఆర్ఆర్ 35 కిలోమీటర్లు విస్తరించి ఉంది. వీటిలో ముఖ్యంగా 9, 7, 6 ఎగ్జిట్ల పరిధిలో ఓఆర్ఆర్పైకి వచ్చే వాహనాలు ఎప్పటికప్పుడు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రోడ్డెక్కితే తిరిగొస్తామో లేదో అనే భయం వాహనదారుల్లో నెలకొంది.

**వేగానికి తోడు నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు**

ఈ సంవత్సరం ప్రారంభమయినప్పటి నుంచి నేటి వరకు 9 నెలల వ్యవధిలో ఓఆర్?ఆర్?పై 28 ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల సంఘటనలను పరిశీలిస్తే మరమ్మతులకు గురైన వాహనాలు రహదారి పక్కన నిలపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వెనక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు నిలిచి ఉన్న వాహనాలను ఢీ కొనడంతోనే అనేక మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది.

వాహనాలను వేగంగా నడపటంతో ప్రమాదాలు ఓఆర్?ఆర్?పై కొన్నిసార్లు వేగంగా నడుపుతున్న లారీలను అకస్మాత్తుగా నిలపడం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు గచ్చిబౌలి నుంచి శంషాబాద్? విమానాశ్రయానికి ఓఆర్?ఆర్?లో వెళ్తున్న కొందరు, వేగంగా కార్లను, వాహనాలను నడపడంతో ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొన్నిచోట్ల సర్వీస్? రోడ్డు నుంచి ఔటర్? రింగ్? రోడ్డులోకి వచ్చేటప్పుడు వాహదారులు సిగ్నల్? వ్యవస్థను ఉపయోగించకుండా దూసుకురావడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఔటర్ ప్రాంతంలో చెట్ల నరికివేత సమయంలో సంబంధిత హెచ్చరిక వ్యవస్థలను కూడా వినియోగించడం లేనట్లు వాహనదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైవే సిబ్బంది రోడ్డు పక్కన వాహనాలను నిలిపి ఉంచడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది.

**ఎక్కువ ప్రమాదాలు అక్కడే**

ఈ సంవత్సరం మార్చి నెలలో మేడ్చల్? జిల్లా శామీర్?పేట ఓఆర్?ఆర్? ఎగ్జిట్–7 దగ్గర కొందరు రోడ్డు పక్కన తమ వాహనాలను నిలిపి భోజనం చేస్తున్నారు. అయితే వెనక నుంచి వచ్చిన కంటైనర్? లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ మార్గంలోని ట్రామా కేర్? సెంటర్ల పరిధిలోనే నిత్యం ప్రమాదాలు జరుగుతాయని అక్కడి సిబ్బంది, స్థానికులు చెబుతున్నారు.

**ప్రమాదకర మలుపులు ఉండటంతో**

శంషాబాద్? కాల్? సెంటర్?కు సమాచారం అందిన పది నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకొని సేవలందిస్తామని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. ఒక్కో షిఫ్టులో ఇద్దరు ఎమర్జెన్సీ పారామెడికల్ సిబ్బంది, ఒక హెల్పర్?, డ్రైవర్? పని చేస్తున్నారు. ఈ రహదారిపై ఎంట్రీ, ఎగ్జిట్? మార్గాల్లో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో భారీ వాహనాలు, ట్రక్కులు బోల్తా పడుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. మేడ్చల్ ఎగ్జిట్? గేట్ వద్ద ఈ పరిస్థితిని గమనించిన అధికారులు స్పీడ్? బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మిగతా ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని వాహనదారులు కోరుతున్నారు.

**ఈ ఏడాదిలో ఓఆర్ఆర్పై ప్రమాదాలు**

పోలీస్‌స్టేషన్ సంఘటనలు
మేడ్చల్10 9,శామీర్‌పేట 6 8,
కీసర 4 3,ఘట్‌కేసర్ 8 0.

# ఎంజీఎంలో భద్రత కరువు..!






● స్లాబ్ పెచ్చులు ఊడిపడి ముగ్గురికి తీవ్ర గాయాలు!

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**

ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు ఆరాధ్య దైవంగా భావించే వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోర ప్రమాదం జరిగింది. ఆరోగ్యశ్రీ వార్డులోని సీలింగ్ స్లాబ్ పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడటంతో బెడ్లపై ఉన్న ముగ్గురు రోగులు తీవ్రంగా గాయపడ్డారు. నూతన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం సిద్ధమవుతున్న తరుణంలో, పాత ఎంజీఎం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోర ప్రమాదం జరిగింది. ఆరోగ్యశ్రీ వార్డులోని సీలింగ్ స్లాబ్ పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడటంతో బెడ్లపై ఉన్న ముగ్గురు రోగులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆరోగ్యశ్రీ వార్డులో జరిగింది.. ఉదయం స్లాబ్ పైకప్పు పెచ్చులు ఊడి పడ్డాయి.. ఆ పెచ్చులు రోగులపై పడడంతో బెడ్ పై నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ముగ్గురు రోగులకు తీవ్ర గాయాలు అయ్యాయి.. గాయపడ్డ వారిలో పెరాలసిస్ వ్యాధితో చికిత్స పొందుతున్న మస్తాన్ (55), అటెండర్స్ ఎల్లమ్మ (50), ఓంకార్ (33) అనే ముగ్గురు ఉన్నారు.

బాధితులు జఫర్గడ్ మండలం ఉప్పుగల్ కి చెందిన వారిగా గుర్తించారు.. తలపగిలి గాయపడిన వారికి ఇదే ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంకుమార్ రెడ్డి పరిశీలించారు.. ఈ వార్డులోని రోగులను మరో వార్డుకు షిఫ్ట్ చేశారు.. ఈ బిల్డింగ్ అతి పురాతన భవనం కావడం వల్ల పై పెచ్చులు ఊడిపడి ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వైద్య సిబ్బంది చెబుతున్నారు.. త్వరలో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతున్న నేపద్యంలో ఈ పేదల పెద్దాసుపత్రిని పూర్తి నిర్లక్ష్యంగా వదిలేశారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో మార్పులు..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా నియమితులయ్యారు.

**కీలక ప్రాంతాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి**

రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలతో పాటు, ప్రధాన పారిశ్రామిక కేంద్రమైన రామగుండంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తు రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ వ్యూహాత్మక నియామకాలు చేపట్టినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తేజస్‌లో ప్రయాణించిన భారత్ జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు



● ఆకట్టుకున్న ఇరుదేశాల సైనిక విన్యాసాలు

**టీమీడియా, న్యూఢిల్లీ :**

భారత్– జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. 'వీర్ గార్డియన్–2026'లో భాగంగా జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ సంయుక్త విన్యాసాలు నిర్వహించారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా, భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కలిసి ప్రయాణించారు. ఈ ప్రయాణం అనంతరం భారత్, జపాన్‌ల వైమానిక దళ చీఫ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించారు. కాగా, ఈ విన్యాసాల్లో ఐఏఎఫ్ తరఫున స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం తేజస్, సుకోయ్–30ఎంకేఐ, రఫేల్ వంటి అత్యాధునిక యుద్ధ విమానాలు పాల్గొనగా, జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్–2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.

**భారత్– జపాన్ రక్షణ సంబంధాలను ఐఏఎఫ్ చీఫ్ హర్షం**

తొలిసారిగా జపాన్ యుద్ధ విమానాలు భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు సాగించడంపై భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. భారత్–జపాన్ మధ్య రక్షణ సహకారంలో ఇదొక ప్రధాన మైలురాయి అని అభిప్రాయపడ్డారు. అలాగే ఇండో–పసిఫిక్‌లో భారత్, జపాన్‌ల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సమన్వయాన్ని నొక్కి చెప్పారు. ఇరు దేశాల వైమానిక దళాల మధ్య బలపడుతున్న సంబంధాలను వర్ణించడానికి అమర్ ప్రీత్ సింగ్ ఒక ప్రాచీన సంస్కృత పదబంధాన్ని ఉటంకించారు.

"'అపత్సు మిత్రం' అంటే ఆపదలో ఆదుకునే స్నేహితుడు అని ఒక సంస్కృత నానుడి ఉంది. భారత వైమానిక దళం, జపాన్ ఎయిర్‌ఫోర్స్ మధ్య ఉన్న సంబంధంలో ప్రతిబింబించే స్ఫూర్తి కూడా సరిగ్గా అదేనని నేను భావిస్తున్నాను. ఇది పరస్పర గౌరవం, వృత్తి పరమైన విశ్వాసం, శాంతి, స్థిరత్వం పట్ల ఉమ్మడి నిబద్ధతపై నిర్మించిన భాగస్వామ్యం. జపాన్ యుద్ధ విమానాలు తొలిసారిగా భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున ఈ విన్యాసాలు ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తాయి. భారత్, జపాన్‌లు స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ ఆధారిత ఇండో–పసిఫిక్ అనే దార్శనికతను పంచుకుంటున్నాయి. ఇరు దేశాల వాయుసేనల మధ్య బలమైన సహకారం ఆయా దేశాల ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. ఈ విన్యాసాలు ఇరు దేశ వైమానిక దళాల మధ్య ఉన్న అత్యంత ఉన్నత స్థాయి నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి. భారత్, జపాన్‌లు కలిసి విన్యాసాలు చేసినప్పుడు ఒకరి నుంచి ఒకరు నేర్చుకుంటాం. కలిసి విమానాలు నడుపుతాం, కలిసి శిక్షణ పొందుతాం. కాబట్టి ఇరుపక్షాలు బలపడతాయి. సంయుక్త విన్యాసాలు ఇరుపక్షాలకు ఒకరి కార్యకలాపాల నుంచి ఒకరు నేర్చుకోవడానికి, వారి సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశాన్ని అందిస్తాయి. "––అమర్ ప్రీత్ సింగ్, భారత వైమానిక దళం చీఫ్

**'తేజస్‌లో ప్రయాణాన్ని ఆయన ఆస్వాదించారని అనుకుంటున్నాను'**

జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ఈ రోజు (ఆదివారం) తేజస్‌లో ప్రయాణించారని భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఆయన ఈ విమానయానాన్ని ఆస్వాదించారని తాను ఆశిస్తున్నానని చెప్పారు. అయితే, భారత రక్షణ విమానయాన రంగం పరిశోధన, అభివృద్ధి, ఉత్పత్తిలో వేగంగా అభివృద్ధి చెందుతోందని అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో తేజస్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, ప్రపంచ సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొన్ని డెలివరీలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. అధునాతన మధ్య తరహా యుద్ధ విమానమైన తేజస్ ఎంకే–2 అభివృద్ధి భారతదేశ రక్షణ విమానయాన పరిశ్రమ అభివృద్ధిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందన్నారు.

**మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా తేజస్ : జపాన్ వైమానిక దళ చీఫ్**

మరోవైపు, భారతీయ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం లభించినందుకు జపాన్ ఎయిర్ సెల్ఫ్–డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, ఈ అనుభవం భారత్–జపాన్ మధ్య పెరుగుతున్న రక్షణ భాగస్వామ్యంలో ఒక కీలకమైన అంశమని పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానాన్ని దేశ సాంకేతిక ఆవిష్కరణకు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి చిహ్నంగా అభివర్ణించారు. విమానాన్ని నడుపుతున్నప్పుడు, దీని అభివృద్ధికి దోహదపడిన సైనిక, పారిశ్రామిక రంగాల్లోని ఎందరో వ్యక్తుల కృషిని తాను స్మరించుకున్నానని చెప్పారు. తేజస్‌లో ప్రయాణాన్ని తాను ఒక అమూల్యమైన అనుభవంగానే కాకుండా, ఎన్నో ఏళ్లుగా మన రెండు దేశాల వైమానిక దళాల మధ్య ఏర్పడిన నమ్మకం, విశ్వాసం, భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన చిహ్నంగా కూడా గుర్తుంచుకుంటానని వివరించారు.

"ఈ రోజు మీతో (ఐఏఎఫ్ చీఫ్‌నుద్దేశించి) ఉండటం నాకు దక్కిన గౌరవం. మీరు అందించిన ఆత్మీయ స్వాగతానికి, ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తేజస్‌లో ప్రయాణించే ఈ అమూల్యమైన అవకాశానికి నేను ఎంతో కృతజ్ఞుడను. స్వదేశీ రక్షణ సామర్థ్యాలతో పుట్టిన విమానంగా, తేజస్ భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీకగా నిలుస్తుంది.

# నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్



● మంత్రి నారా లోకేశ్

**టీ మీడియా ,సెప్టెంబర్ 20 , అమరావతి బ్యూరో :**

క్లాస్‌రూమ్ నుంచే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. సాంకేతికతకు భారతీయ విలువలు జోడిస్తే ప్రపంచ విజేతలుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన భారతీయం కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొనడానికి వచ్చిన లోకేశ్?కి ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.

విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం విద్యార్థులు ఆలపించిన వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, విశ్వేశ్వరయ్య తదితరుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. వారి దేశభక్తి సందేశాలు ఆకట్టుకున్నాయి. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, దేశభక్తిపై సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. లోకేశ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశభక్తి, త్యాగధనుల స్ఫూర్తి, విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్



## మాస్కో చరిత్రలోనే అతిపెద్ద డ్రోన్ దాడి

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, ఢిల్లీ బ్యూరో :**
రష్యా– ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పార్లమెంటర్ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ విరుచుకుపడింది. మునుపెన్నడూ లేని స్థాయిలో రాత్రికి రాత్రే వందలాది డ్రోన్లను ప్రయోగించింది. ఈ దాడుల్లో ఇద్దరు పౌరులు ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. పలు భవనాలు, చమురు శుద్ధి కర్మాగారాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, ఉక్రెయిన్ ప్రయోగించిన చాలా డ్రోన్లను తమ బలగాలు మార్గమధ్యంలోనే అడ్డుకున్నాయని రష్యా ప్రకటించింది.

మాస్కో ఆయిల్ రిఫైనరీలో పెద్దఎత్తున మంటలు

అయితే, ఉక్రెయిన్? దాడుల కారణంగా మాస్కో ఆయిల్ రిఫైనరీలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో సమీప ప్రాంతాల్లో భారీగా పొగ వ్యాపించింది. పలు నివాసాలు దెబ్బతిన్నాయి. మాస్కో చరిత్రలోనే అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని అధికారులు తెలిపారు. మాస్కో వైపు దూసుకొచ్చిన 450కుపైగా డ్రోన్లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. అటు రష్యా ఆక్రమిత క్రిమియాపైనా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున దాడులు కొనసాగిస్తోంది. సైనిక సరఫరాలను, విద్యుత్తు వ్యవస్థల్ని స్తంభింపజేసేలా తాజా దాడులు జరిపింది. వీటి కారణంగా మాస్కోలోని ప్రధాన విమానాశ్రయాలు తాత్కాలికంగా మూతపడ్డాయి. దీంతో పలు విమానాలు రద్దుకాగా మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి.

రష్యా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచడమే లక్ష్యం

ఈ దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందించారు. రష్యా చమురు, లాజిస్టిక్స్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేసినట్లు ఎక్స్ వెల్లడించారు. ఈ దాడుల్లో రష్యా చమురు కర్మాగారం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఇందుకు గానూ, తమ సైనిక సిబ్బంది, గూఢచర్య విభాగానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో రష్యా యుద్ధ యంత్రాంగాన్ని నడిపిస్తున్న బిలియన్ల కొద్దీ డాలర్ల ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇకనైనా మాస్కో యుద్ధాన్ని ముగించి, శాంతి దిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు జెలెన్?స్కీ తెలిపారు.

యుద్ధం అనంతరం తొలిసారిగా ఎన్నికలు

మరోవైపు, ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యాలో తొలిసారిగా పార్లమెంటర్ ఎన్నికలు జరుగుతున్నాయి. అధ్యక్షుడు పుతిన్ విధానాలను వ్యతిరేకించే ప్రతిపక్షం దాదాపుగా లేకుండా సాగుతున్న ఈ ఎన్నికల ద్వారా క్రెమ్లిన్ ఆధిపత్యం మరింత సుస్థిరం కానుంది. అయితే రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో కూడా పోలింగ్ నిర్వహించడాన్ని కీవ్ తీవ్రంగా తప్పుబట్టింది. రష్యా ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకే ఉక్రెయిన్ తాజా దాడులకు పాల్పడిందని, అయితే ఆ కుట్రలో శత్రువులు విఫలమయ్యారని రష్యా పేర్కొంది. ఉక్రెయిన్ డ్రోన్‌లను సమర్థవంతంగా కూల్చివేశాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. రష్యా రాజధాని వైపు వస్తున్న 450 డ్రోన్‌లను మార్గమధ్యంలో ధ్వంసం చేశారని మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు.

# లంబోదరునికి ప్రత్యేక పూజలు



## పాల్గొన్న ఆర్ జె సి కృష్ణ, నామవరపు ఈశ్వర్

**టి మీడియా, సెప్టెంబర్20, ఖమ్మం:**
స్థానిక జహీర్పుర ఎస్సీ కాలనీలోని రేషన్ షాపు వద్ద లంబోదర యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేష్ మండపం లో ఎస్బిఐటి, ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నాయకులు నామవరపు ఈశ్వర్, నామవరపు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమానికి ఆర్ జె సి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గణనాథుడికి ధూప దీప నైవేద్యాలతో, హారతులతో పూజలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా భక్తులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ గణేష్ వేడుకలు ప్రజల్లో ఐకమత్యాన్ని , సహకార గుణాన్ని పెంపొందిస్తున్నాయ ని తెలిపారు. నామవరపు ఈశ్వర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల స్ఫూర్తితో యువత సమైక్యతతో ఉండి తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నామవరపు సతీష్, పి నాగరాజు, పోటు శరత్, బత్తుల మురళి, కనకం వీరభద్రం, మాటేటి కిరణ్, రాఘవరపు ప్రసాద్, సత్యనారాయణ, వడ్లమూడి రవి, మానుకొండ చంద్రకాంత్, భరత్, సంపత్, గాదె రవి, ముతేష్, అనిల్ , ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆర్ఎంపీ వైద్యుడు మృతి..!

**టీ మీడియా,సెప్టెంబర్20,సింగరేణి(కారేపల్లి):**
సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు పుల్లారావు (42) గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం హార్ట్ ఎటాక్ రావడంతో ఆయన మరణించాడు. రెండు దశాబ్దాలుగా వైద్య సేవలందించిన పుల్లారావు అంత్యక్రియలు సోమవారం నిర్వహించనున్నారు. స్వస్థలం పెద్దమండవలో సోమవారం అంత్యక్రియలు చేపడతామని కుటుంబ సభ్యులు తెలిపారు.ముదిగొండ మండలం పెద్దమండవకు చెందిన పుల్లారావు పాతికేళ్ల కిందట మాదారం గ్రామానికి వచ్చి ఆర్ఎంపి వైద్యుడిగా పని చేస్తున్నాడు. అందరితో కలుపుగోలుగా ఉంటూ.. వైద్యం చేసిన పుల్లారావు గుండెపోటుతో మరణించడం అందర్నీ షాక్‌కు గురి చేసింది. ఆయన మృతితో మాదారం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సర్పంచ్ ఉమా నరేష్‌తో పాటు గ్రామస్తులు పుల్లారావుకు నివాళులర్పించారు.దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు మాదారం పరిసర ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవనందించిన పుల్లారావు ఆకస్మిక మరణం



తీరని లోటని పలువురు అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుని స్వగ్రామం పెద్ద మండవలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# దసరా సెలవులపై క్లారిటీ



## విద్యార్థులకు పండుగే.. పండుగ..

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**
ఏపీ, తెలంగాణలోని విద్యార్థుకు భారీ శుభవార్త అందింది. దసరా సెలవుల లిస్టును తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. తెలంగాణలో ఒకలా.. ఏపీలో మరోలా సెలవులు ఉన్నాయి. ఈ మేరకు విద్యాశాఖలు దసరా సెలవుల లిస్టును విడుదల చేశాయి. దసరా వస్తుందంటే చాలు.. ముందుగా సెలవుల గురించే ఎక్కువ చర్చ జరుగుతూ ఉంటాయి. విద్యార్థులు పండుగ సెలవుల కోసం ఎదురుచూస్తుంటారు. సెలవుల్లో తమ సొంతూర్లకు వెళ్లి కుటుంబంతో సరదాగా గడుపుతుంటారు. ఏపీ, తెలంగాణలో విద్యాసంస్థలకు దసరా సెలవులు ఎప్పటినుంచి ఎప్పటివరకు అనేది ఇప్పుడు చూద్దాం.

ఏపీ, తెలంగాణలో దసరా సెలవులు ఇవే..

తెలంగాణలో మొత్తం 13 రోజుల పాటు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. దసరాతో పాటు బతుకమ్మ కూడా వస్తుండటంతో ఎక్కువ రోజులు సెలవులు ఇచ్చింది. అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు దసరా సెలవులు ప్రకటించారు. విద్యాసంస్థలకు చివరి వర్కింగ్ డే అక్టోబర్ 9. ఆ తర్వాత సెలవుల అనంతరం అక్టోబర్ 23వ తేదీనుంచి విద్యాసంస్థలు తిరిగి తెరుకుంటాయి. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థలకు ఈ సెలవులు వర్తిస్తాయి. తప్పనిసరిగా అన్ని సంస్థలు వీటిని అమలు చేయాల్సి ఉంటుంది. ఇక ఏపీ విషయానికొస్తే.. 10 రోజుల పాటు విద్యా సంస్థలకు సెలవులు వచ్చాయి. 2026–27 విద్యా క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 12 నుంచి దసరా పండుగ సెలవులు మొదలవుతాయి. అక్టోబర్ 21 వరకు మొత్తం 10 రోజుల పాటు సెలవులు కొనసాగుతాయి. ఏపీ, తెలంగాణలో సెలవులు భిన్నంగా ఉన్నాయి. అయితే క్రైస్తవ, మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించి సెలవులు భిన్నంగా ఉంటాయి.

# మెడికల్ కాలేజీకి వెంకటమ్మ మృతదేహం



**టీ మీడియా,సెప్టెంబర్20,మహబూబాబాద్:**
భావి మెడికల్ విద్యార్థులకు పరీక్షల కోసం తమ తల్లి మృతదేహాన్ని మానుకోట మెడికల్ కాలేజీకి అందజేసి ఆదర్శంగా నిలిచింది 'దర్శనం' కుటుంబం. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన దర్శనం వెంకటమ్మ (76) శనివారం మృతి చెందారు. ఆమె కుమారుడు న్యాయవాది దర్శనం రామకృష్ణ, తమ్ముడు ఏఆర్ కానిస్టేబుల్ నాగార్జునలతో పాటు ఐదుగురు అక్కాచెల్లెళ్ల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ప్రోత్సాహంతో తమ తల్లి వెంకటమ్మ పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి అందించేందుకు ముందుకు వచ్చారు. హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించిన వెంకటమ్మ మృతదేహాన్ని వారి నివాసానికి తరలించారు. మాజీ ఎంపీ మాలోతు కవితతో పాటు పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాదులు, ప్రజా, కుల సంఘాల నాయకులు, జర్నలిస్టులు, బంధువులు తరలివచ్చి వెంకటమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వెంకటమ్మ మృతదేహాన్ని ఊరేగింపుగా మెడికల్ కాలేజీకి తరలించారు. అక్కడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ రెడ్డి, అటానమీ హెచ్ఓడీ డాక్టర్ భరత్ కుమార్ లకు మృతదేహాన్ని అప్పగించారు.

# 4 ఏళ్లకే నూరేళ్లు నిండిపోయినయా బిడ్డా...

**టి మీడియా, సెప్టెంబర్20, జూలూరుపాడు :**
అప్పటివరకు కళ్ల ముందే ఆడుతూ పాడుతూ గడిపిన ఆ చిన్నారి.. తల్లిదండ్రుల నవ్వులతో ఇల్లంతా సందడి చేసింది. కానీ ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ఆడుకుంటూ వెళ్లి ఇంటి ముందున్న కారెక్కిన ఆ నాలుగేళ్ల చిన్నారికి అదే మృత్యుకూపంగా మారింది. డోర్ ఆటోమేటిక్‌గా లాక్ అయిపోవడం, బయటకు రాలేక లోపలే ఊపిరాడక స్పృహ కోల్పోయి విగతజీవిగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోబానగర్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వినోబానగర్ గ్రామ సర్పంచ్ గంగావతి నవీన్, ఐశ్వర్య దంపతులకు తన్విత శ్రీ (4), సురక్ష అనే కూతుళ్ల ఉన్నారు. తన్విత శ్రీ ఏనుకూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతుంది. ఆదివారం కావడంతో పాఠశాలకు సెలవు ఉండటంతో చిన్నారి ఇంట్లోనే ఉంది. ఉదయం



11 గంటల సమయంలో తల్లి ఇంట్లో పని చేసుకుంటుండగా తన్వితఆడుకుంటూ ఇంటి బయటకు వచ్చింది. ఇంటి ముందు నిలిపి ఉంచిన తమ కారులోకి సరదాగా ఎక్కింది. ఆ సమయంలో కారు డోరు లాక్ అయిపోవడంతో చిన్నారి లోపలే చిక్కుకుపోయింది. తీవ్రమైన వేడి, ఊపిరాడకపోవడంతో స్పృహతప్పి ముందు సీటు కింద భాగంలో పడిపోయింది.గ్రామమంతా వెతికారు.. చివరకు కారులోనే కొద్దిసేపటి తర్వాత ఆడుకుంటున్న పాప కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లి బంధువులను, ఇరుగుపొరుగు వారిని అప్రమత్తం చేసింది. గ్రామంలోని సందులన్నీ గాలించినా చిన్నారి ఆచూకీ లభించలేదు. చివరకు అనుమానం వచ్చి ఇంటి ముందే ఆపి ఉంచిన కారు లోపల చూడగా, ముందు సీటు కింద చిన్నారి అచేతనంగా పడి ఉండటం కనిపించింది. వెంటనే డోర్లు తెరిచి ఆమెను బయటకు తీసి, జూలూరుపాడులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కొత్తగూడెం తరలించారు. అయితే అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# సూపర్ ఎల్‌నినో ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)
ఆర్ఎన్ఆర్? 15048 (తెలంగాణ సోనా), హెచ్?ఎంటీ సోనా వంటి రకాలను సాగు చేస్తారు. కొత్తగా ప్రవేశపెట్టిన బీపీటీ–3372 విదేశీ ఎగుమతులకు అత్యంత అనుకూలమైనది. దక్షిణ కోస్తా ప్రాంతాలైన నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఎన్?ఎల్?ఆర్ 34449 (నెల్లూరు మసూరి), ఎన్?ఎల్?ఆర్ 40024 (శ్రీముఖి), ఎన్?ఎల్?ఆర్ 3041, బీపీటీ 5204 వంటి ఎన్?ఎల్?ఆర్ రకాలను సాగు చేస్తారు.రాయలసీమ ప్రాంతాలైన వైఎస్?ఆర్? కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలో ఎన్?డీఎల్?ఆర్? 7, ఎన్?డీఎల్?ఆర్? 8, కృష్ణహంస, శివాని, ఎంటీయూ 1010, జగిత్యాల రకాలను సాగు చేస్తారు.మరోవైపు రాష్ట్రంలో అత్యధికంగా సోనా మసూరి/ సాంబ మసూరి (బీపీటీ 5204), ఎంటీయూ 7029 (స్వర్ణ) బియ్యాన్ని వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కానీ ఈ ఏడాది తేమ కొరత కారణంగా, ముఖ్యంగా మెట్ట/వర్షాధార ప్రాంతాల్లో ఈ రకాల దిగుబడి తగ్గింది.

పెరుగుతున్న ఖర్చులు – తగ్గుతున్న దిగుబడులు :
మరోవైపు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు తగ్గుతున్న దిగుబడులు అన్నదాతలను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. దీంతో రైతు సంఘాలు ప్రత్యేక కరవు ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాక వరి దిగుబడులు తగ్గడం వల్ల మార్కెట్ యార్డులకు చేరే ధాన్యం తగ్గనుంది. ఫలితంగా హమాలీలు, కూలీల జీవనోపాధిపై ప్రభావం చూపనుంది. అదేవిధంగా ఈ ప్రభావం రైస్ మిల్లులపై కూడా ఉండనుంది.మరోవైపు ఉత్పత్తి తగ్గితే ఎగుమతి ధరలు పెరుగుతాయి. ఇప్పటికే ఏడాది గరిష్టానికి బియ్యం ధరలు చేరడంతో వినియోగదారుల్లో సర్వత్రా నిరసన, ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు అంతరాయం కలగకుండా చూసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# సరిపడా మిషన్ భగీరథ నీరు అందించాలి

⏭ డిమాండ్ చేసినసర్పంచ్ బానోత్ సదర్ లాల్



**టీ మీడియా, సెప్టెంబర్ 20,అశ్వాపురం:**
అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ కావడంతో నీటి వినియోగం అధికంగా ఉంటుందని, అందువల్ల గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా తగినంత మిషన్ భగీరథ నీటి సరఫరా ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ కోరారు.అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్ వద్ద ఉన్న నూటఇరవై కేఎల్ ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌కు గత పది రోజులుగా సరిపడా మిషన్ భగీరథ నీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సర్పంచ్ సదర్ లాల్ మిషన్ భగీరథ గ్రిడ్ సిబ్బందితో మాట్లాడగా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు.అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ కి సమస్యను వివరించగా, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని సర్పంచ్ తెలిపారు.అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ కావడం, జనాభా మరియు నీటి వినియోగం అధికంగా ఉండటం దృష్ట్యా, ఆయుర్వేదిక్ హాస్పిటల్ వద్ద ఉన్న నూటఇరవై కేఎల్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు సరిపడా మిషన్ భగీరథ నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను సర్పంచ్ బానోత్ సదర్ లాల్ కోరారు.

# ఆగని 'సిండికేట్' దందా..!







⏭ ఫిర్యాదులు చేసినా పట్టింపు లేదా..?

⏭ ఎక్సైజ్ శాఖ మౌనంపై అనుమానాలు

⏭ బెల్ట్‌షాపులకు మద్యం చేరుతున్నా నిఘా ఏది..?

**టీ మీడియా,సెప్టెంబర్20,సింగరేణి(కారేపల్లి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మద్యం 'సిండికేట్' దందా కొనసాగుతోందనే ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.గ్రామాల్లో బెల్ట్‌షాపులకు మద్యం చేరుతోందని,ఆటోల ద్వారా మద్యం తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా ఎక్సైజ్ శాఖ నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.దీనిపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో "ఇంకెవరికి చెప్పుకోవాలి..?" అని ప్రశ్నిస్తున్నారు.

**ఫిర్యాదు చేసి 20 రోజులు.. చర్యలేవి?**
మద్యం సిండికేట్ వ్యవహారం,బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా తదితర అంశాలపై ఆగస్టు 31న మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా రసీదు నంబరు 13/2026 జారీ చేశారు. ఫిర్యాదు చేసి 20 రోజులు గడిచినా దానిపై ఎలాంటి విచారణ జరిగింది..? ఎక్సైజ్ శాఖ ఏం చర్యలు చేపట్టింది..?అనే విషయాలపై స్పష్టత లేదని ఫిర్యాదుదారులు అంటున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,వాస్తవాలను నిర్ధారించి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తారు.కానీ ఇక్కడ ఫిర్యాదు స్వీకరణ,రసీదు జారీతోనే ప్రక్రియ ఆగిపోయిందా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆటోల్లో మద్యం.. నిఘా ఎక్కడ?**
గ్రామాల్లోని బెల్ట్‌షాపులకు మద్యం ఎక్కడి నుంచి వస్తోంది..? ఎవరు సరఫరా చేస్తున్నారు..? ఆటోల్లో మద్యం తరలిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత..? అనే అంశాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల నుంచి జరిగే విక్రయాలు,స్టాక్ వివరాలను పరిశీలిస్తే బెల్ట్‌షాపులకు మద్యం చేరుతున్న మార్గాలను గుర్తించడం సాధ్యం కాదా..? అని ప్రశ్నిస్తున్నారు.గ్రామాల్లో చిన్నచిన్న బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవడంతోనే సరిపెట్టకుండా వాటికి సరుకు అందిస్తున్న మూలాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

**ఫిర్యాదులు చేసినా పట్టింపు లేదా?**
అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలు అధికారికంగా ఫిర్యాదు చేసిన తర్వాత కూడా చర్యలపై సమాచారం లేకపోతే ఫిర్యాదులు చేయడం వల్ల ప్రయోజనం ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది. ఫిర్యాదు వచ్చిన తర్వాత ఎక్కడ తనిఖీలు చేశారు..? ఎంత మద్యం స్వాధీనం చేసుకున్నారు..? ఎవరిపై కేసులు నమోదు చేశారు..?ఫిర్యాదులోని అంశాలపై విచారణలో ఏం తేలింది..?అనే వివరాలను అధికారులు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజావాణి'లో చెప్పినా వినరా..?**
ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకే ప్రజావాణి.అక్కడ ఇచ్చిన దరఖాస్తుకే స్పందన లేకపోతే సామాన్యుడు ఇంకెక్కడికి వెళ్లాలని పలువురు ప్రశ్నిస్తున్నారు.మండల స్థాయిలో ఇచ్చిన ఫిర్యాదుకు పరిష్కారం లభించకపోతే ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి వెళ్లాల్సిందేనా..? అని నిలదీస్తున్నారు.దరఖాస్తులు తీసుకోవడం,రసీదులు ఇవ్వడమే ప్రజావాణి లక్ష్యం కాదని,వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి వాటిపై తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారులకు తెలియజేసినప్పుడే కార్యక్రమంపై ప్రజలకు నమ్మకం ఉంటుందని అంటున్నారు.

**మౌనం వీడి సమాధానం చెప్పాలి**
మద్యం సిండికేట్‌పై వస్తున్న ఆరోపణలకు తెరదించాలంటే ఎక్సైజ్ శాఖ సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఆగస్టు 31న రసీదు నంబరు 13/2026తో ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? సిండికేట్ ఆరోపణల్లో వాస్తవమెంత..?బెల్ట్‌షాపులకు మద్యం ఎక్కడి నుంచి వస్తోంది..?అనే అంశాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.రసీదు ఇచ్చారు..చర్య ఏది?మద్యం సిండికేట్,అక్రమ విక్రయాలు,బెల్ట్‌షాపులకు సరఫరాపై ఆరోపణలు 20 రోజులు గడిచినా చర్యలపై స్పష్టత లేకపోవడంతో"ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం రసీదు పొందేందుకేనా..?సమస్య పరిష్కారం కోసం కాదా..?"అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# అన్న ప్రసాద వితరణ



**టి మీడియా, సెప్టెంబర్20, ఖమ్మం రూరల్:**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులోని టి.ఎన్.జి.ఓ.లు కాలనీ నందు శ్రీ భ్రమరాంబిక సమేత అమరలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ విఘ్నేశ్వర, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవార్ల ఆలయ సముదాయం నందు 'అన్న ప్రసాద వితరణ' కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలూరు శ్రీనివాసరావు సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రిక్యాంపు కార్యాలయ ఇన్చార్జి శ్రీ దయాకర్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి చైర్మన్ బైరు హరినాథ్ బాబు 22 వ వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్ రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోలా రాంబాబు సభ్యులు టీఎన్జీవోస్ ఈ బ్లాక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాయల మురళి కృష్ణ ప్రసాద్ , సభ్యులు అశేష భక్తుల పాల్గొని పూజలు నిర్వహించి ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జయప్రదం చేసినారు.

# ఘనంగా మహా అన్నదానం

⏭ 800 మందికి పైగా అన్నప్రసాద వితరణ



**టి మీడియా, సెప్టెంబర్20, ఖమ్మం రూరల్:**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్‌నగర్–2, రోడ్ నంబర్–4 (రచ్చబండ)లో శ్రీ సిద్ధి వినాయక స్వామి 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా సాగింది. సుమారు 800 మంది పైగా భక్తులు, స్థానికులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమానికి మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్స్ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాన్ని అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రావెల శ్రీనివాస్, బానోత్ కోటేశ్వరరావు, నాగేందర్, కొంకా స్వరూప్ చౌదరి, దునక శ్రీనివాస్, స్వామి, నరసింహారావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రాకేష్, కుంకు శ్రీనివాస్, సేవ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆడపిల్లను వేధించే సాహసం చేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)
సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఆదివారం లఖ్?నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠిన విధానంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించిందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు.
తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకుజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు. "యూపీలో రోజూ అల్లర్లు చెలరేగేవి. కర్ఫ్యూలు నెలల తరబడి కొనసాగేవి. అలీగఢ్‌లో, మేరఠ్?లో అల్లర్లు జరిగాయి. ముజఫర్‌నగర్‌లో ఆరు నెలల పాటు అల్లర్లు నిర్విరామంగా కొనసాగాయి. సామాన్య పౌరులు, వ్యాపారుల సంగతి పక్కన పెట్టండి. ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, చివరకు న్యాయవ్యవస్థకు కూడా మాఫియా ఒక సవాలుగా ఉండేది! ఒకవేళ మాఫియా కాన్వాయ్ వెళుతుంటే ముందు వారిని వెళ్లనిచ్చేందుకు న్యాయాధికారుల వాహనాలను ఆపేసేవారు. ఈ రోజు, ఏ గ్యాంగ్‌స్టర్ అయినా బహిరంగ జీపులో ఆయుధాలు ప్రదర్శిస్తూ బీభత్సం సృష్టించగలడా? ఈ రోజు, పండుగలకు ముందు అశాంతిని రెచ్చగొట్టడానికి ఎవరైనా ధైర్యం చేస్తారా? ఈ రోజు ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎవరైనా వరుస అల్లర్లను ప్రేరేపించగలరా? ఈ మొత్తం పరివర్తనకు యూపీ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిపాలనా నమూనాల గురించి చర్చ నడిచినప్పుడల్లా, యూపీ పోలీస్? మోడల్? గురించి కూడా మాట్లాడుకోవడం మీరు గమనించే ఉంటారు."––యోగి ఆదిత్యనాథ్, యూపీ ముఖ్యమంత్రి

# పనులకు మంత్రి శంకుస్థాపన

⏭|చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**టీ మీడియా ,సెప్టెంబర్ 20 ,దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని మినిగోనిపల్లి వద్ద కీలక రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి , స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. దేవరకద్ర నుంచి మినిగోనిపల్లి, గుడిబండ, ముచ్చింతల, తిరుమలాపూర్, దాసర్‌పల్లి, గూడూరు మీదుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం వరకు, అలాగే కురుమూర్తి దేవస్థానం నుంచి వెంకంపల్లి, పేరూరు, ముత్యాలంపల్లి, వర్నే వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.103 కోట్ల 54 లక్షల రూపాయల నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన అలాగే జాతీయ రహదారి –– 44 నుంచి పొన్నకల్, నందిపేట్, జీనుగురాళ్ల, డోకూర్ మీదుగా దేవరకద్ర వరకు రహదారి నిర్మాణ, మరమ్మతుల పనులకు రూ.13 కోట్ల 43 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.భూత్పూర్ చౌరస్తా నుంచి భూత్పూర్, కొత్తమొల్గర, వెలికిచర్ల, భట్టుపల్లి తండా మీదుగా కర్వేన వరకు రహదారి విస్తరణ, మరమ్మతు పనులకు రూ.18 కోట్ల 1 లక్ష రూపాయల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ మూడు ప్రధాన రహదారి పనులకు మొత్తం 134 కోట్ల 98 లక్షల రూపాయల నిధులతో రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ రహదారి పనులు పూర్తయితే దేవరకద్ర నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం అందడంతో పాటు, ప్రజల ప్రయాణ సమయం తగ్గి, శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు దేవరకద్ర నియోజకవర్గానికి విచ్చేసిన ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గార్లకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# సూర్యాపేటలో ఘోర ప్రమాదం..



- **కారులో సజీవదహనమైన వైద్యుడు**

**టీ మీడియా ,సెప్టెంబర్ 20,సూర్యాపేట :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కాసకుర్తి జగదీశ్ మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. ఈ విషాద ఘటన పిల్లలమర్రి శివారులోని హైదరాబాద్–ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది

**డివైడర్‌ను ఢీకొట్టిన కారు**

ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ జగదీశ్ తన కారులో ఖమ్మం వైపు వెళ్తున్నారు. పిల్లలమర్రి సమీపానికి చేరుకోగానే కారు అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు వాహనం మొత్తం వ్యాపించడంతో కారు తీవ్రంగా దగ్ధమైంది.

**కారులోనే చిక్కుకుని మృతి**

మంటలు వేగంగా వ్యాపించడంతో కారు డోర్లు లాక్ అయినట్లు సమాచారం. దీంతో డాక్టర్ జగదీశ్ వాహనం నుంచి బయటకు రాలేకపోయారు. మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదాన్ని గమనించిన ఇతర వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే డాక్టర్ జగదీశ్ ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది

# సాగు భూములకు సీతారామ జలాలు అందించాలి

- **జిల్లా మంత్రులు తీసుకోవాలి**
- **బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ**



**టీ మీడియా,సెప్టెంబర్20,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని సాగు భూములకు గోదావరి జలాలు అందేలా సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులను రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారేపల్లి,కామేపల్లి మండలాల రైతులు ఏళ్లుగా చెరువులు,కుంటలు,వర్షాలపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు.2016లో సీతారామ ప్రాజెక్టు ప్రారంభ సమయంలో రోళ్లపాడు నుంచి కారేపల్లి,కామేపల్లి మండలాలకు సాగునీరు అందించేలా డిజైన్ రూపొందించారని,తర్వాత దానిని మార్చి రేలకాయలపల్లి వద్ద అండర్ టన్నెల్ ద్వారా నీటిని కామేపల్లి,గార్ల,డోర్నకల్ మీదుగా పాలేరు రిజర్వాయర్‌కు తరలించేలా పనులు చేపట్టారని పేర్కొన్నారు.సీతారామ కాలువలు సింగరేణి మండలంలోని రేలకాయలపల్లి, చీమలపాడు,బాజుమల్లాయిగూడెం,పాటిమీదిగుంపు ప్రాంతాల మీదుగా వెళ్తున్నా స్థానిక సాగు భూములకు నీరు అందే అవకాశం లేకపోవడం అన్యాయమన్నారు.ప్రాజెక్టు డిజైన్‌లో మండల సాగు భూములను చేర్చి అవసరమైన కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు.జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకొని సింగరేణి మండలానికి గోదావరి జలాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం స్పందించకపోతే రైతులను ఐక్యం చేసి సాగునీటి కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర,రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,మాజీ సర్పంచ్‌లు భూక్యా రమణ,బానోతు సక్రామ్,పిప్పల కృష్ణ,తారాచంద్,అజ్మీర శోభన్,బుడిగె వెంకటేశ్వర్లు,నరసింహారావు,రాజయ్య,ఎర్రిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరెంపులలో అన్నదానం





- **సోదరభావానికి ప్రతీకగా నిలిచిన గ్రామం**

**టి మీడియా, సెప్టెంబర్20, ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెంపుల గ్రామం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. హిందూ, ముస్లిం ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పరస్పరం పాల్గొంటూ గ్రామస్తులు సోదరభావాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో హనుమాన్ టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహా అన్నదానం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి సర్పంచ్ బండి సతీష్, ఉపసర్పంచ్ షేక్ దావూద్ ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఆరెంపులలో దర్గాకు హిందువులు భక్తితో వెళ్లడంతో పాటు, వినాయక చవితి వంటి హిందూ పండుగల్లో ముస్లింలు సైతం పాల్గొంటుండటం గ్రామంలోని సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. మతాలు వేరైనా.. మనసులు ఒక్కటేననే సందేశాన్ని ఆరెంపుల గ్రామం చాటుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి భాస్కరరావు, బండి వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటేశ్వర్లు, షేక్ జానీమియా, మోత్కూరు శ్రీనివాసరావు తదితరులతో పాటు హనుమాన్ టెంపుల్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌదీపై హూతీల దాడి

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లో ఈ విమానం టేకాఫ్ అవ్వటం ఉద్రిక్తతలను మరింత పెంచింది. బ్రిటన్ స్థావరం నుంచి అమెరికా బాంబర్ టేకాఫ్ అవుతున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ బాంబర్ ఇరాన్‌కు చేరుకోవటానికి సుమారు 6నుంచి 8గంటల సమయం పడుతుంది. ఈ బేస్ నుంచి సాధారణంగానే అమెరికా బాంబర్ల రొటేషన్లు, శిక్షణ కార్యకలాపాలు జరుగుతుంటాయి. కానీ ఈ బాంబర్ 'ఆఫ్టర్‌బర్నర్ల'ను ఉపయోగిస్తూ టేకాఫ్ అవ్వటాన్ని చూస్తే అది పూర్తిస్థాయి ఆయుధాలు లేదా భారీ లోడ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి నెల నుంచి ఇరాన్ స్థావరాలపై జరుగుతున్న దాడులకు ఫెయిర్‌ఫోర్డ్ బేస్ ప్రధాన కేంద్రంగా వ్యవహరిస్తోంది.

**పౌరులకు అమెరికా కీలక హెచ్చరికలు**

మరోవైపు అమెరికా తమ పౌరులను అప్రమత్తం చేసింది. అనుకోనిస్థాయిలో దాడులు జరిగే ప్రమాదం ఉందని ఆప్రాంతంలో ఉన్న అమెరికన్లు అలర్ట్‌గా ఉండాలని 11రాయబార కార్యాలయాలు ఈ మేరకు భద్రతా హెచ్చరిక జారీచేశాయి. పరిస్థితులు ఎప్పుడైనా చేయి దాటే ప్రమాదం ఉన్నందున విమానాల రద్దు, గగనతలాల మూసివేత, ఇతర ప్రయాణ అంతరాయాలకు అమెరికన్లు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఇరాన్ మద్దతు ఉన్న హూతీ రెబల్స్, సౌదీ అరేబియా మధ్య దాడులు తీవ్రమవుతున్నాయని ముఖ్యంగా విమానాశ్రయాలపై జరుగుతున్న దాడులను ప్రధానంగా ప్రస్తావించింది. ఈ సైనిక ఘర్షణలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది.

# పెరిగిన బియ్యం ధరలు!



- **క్వింటాల్‌పై రూ.వేయికిపైగా**

**టీ మీడియా ,సెప్టెంబర్ 20, ఉమ్మడి కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతూ సామాన్య వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధిగాంచిన నంద్యాల సోన, కర్నూలు సోనా రకాల బియ్యం ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. గత మూడు నెలల క్రితం నంద్యాల సోన 50 కేజీల బియ్యం ప్యాకెట్ ధర రూ. 2,600 ఉండగా, ప్రస్తుతం అది ఏకంగా రూ. 3,800కి పెరిగింది.

అలాగే కర్నూలు సోనా బియ్యం ధర మూడు నెలల క్రితం రూ. 2,400 ఉండగా, ప్రస్తుతం మార్కెట్లో రూ. 3,500కి చేరింది. ముఖ్యంగా గత పది రోజులుగా బియ్యం ధరలు భారీగా పెరుగుతుండగా, కేవలం ఈ కొద్ది రోజుల వ్యవధిలోనే 50 కేజీల బస్తాపై సుమారు రూ. 500 వరకు ధర పెరగడం గమనార్హం.అయితే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఎల్‌నీనో ఎఫెక్ట్‌తో ఉత్పత్తి తగ్గమే అంటున్నారు వ్యాపారులు.

అవును ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో వరి పంట సాగు తీవ్రంగా పడిపోయిందని.. సాగు లేకపోవడంతో మార్కెట్లో వచ్చే వడ్ల శాతం తగ్గి బియ్యం కొరత ఏర్పడిందని.. దీనికి తోడు మార్కెట్‌లో బియ్యానికి డిమాండ్ పెరగడతో ధరలు కూడా పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. రానున్న రోజుల్లో ఈ బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోందని చెబుతున్నారు.

# కె టి ఆర్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు




**టీ మీడియా,సెప్టెంబర్ 20 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో శనివారం బి అర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ హైలో మాట్లాడుతూ కొల్లాపూర్ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎం ఎల్ ఏ హర్షవర్ధన్ రెడ్డి తండ్రి మృత దేహాన్ని పరామర్శించేందుకు వచ్చిన కె టి ఆర్ అనవసర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నీటి లెక్కలపై తప్పుడు ప్రచారశీ చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు గత పదేళ్ళ పాలనలో ఏంచేసారని అన్నారు ఋతుపవనాలకు కె టి ఆర్ కు సంబంధం లేదని అన్నారు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కె టి ఆర్ ప్రసిడెంట్3వస్తేనే వర్షం వచ్చినా అని ఎద్దేవా చేశారు డిఓదా కే టి ఆర్

# జూరాల నుండి నీళ్లు వదులుకున్న రైతులు




- **పోలీసుల పహారాలో ప్రాజెక్ట్**

**టి మీడియా, సెప్టెంబర్ 20, ఆత్మకూరు :** వనపర్తి జిల్లా జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నీటిని నిలిపివేయడంతో ఆయకట్టు రైతులు ఆగ్రహం చెంది జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు ధర్నా చేసినా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ఆగ్రహించి జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ రెగ్యులేటర్‌పైకి ఎక్కి స్వయంగా నీటిని విడుదల చేసుకున్న రైతులు. జూరాల ఆయకట్టు సాగు సందీప్తంలో పడింది.అధికారులు లెఫ్ట్ కెనాల్ వాటర్ బందు చేయడం వల్ల ఎనిమిది రోజులుగా సాగునీరు రాక పంటలు ఎండిపోయి రైతుల కడుపుమంటతో ప్రాజెక్టుపై ధర్నాకు దిగితే కనికరం చూపని అధికారులు అధికార పార్టీ నాయకులు పంటలుఎండిపోతున్నాయని రైతులే స్వయంగా లెఫ్ట్ కెనాల్ గేట్లు ఎత్తి నీటిని వదిలారు. కానీ రాత్రి 11 గంటలకు పోలీస్ బందోబస్తు పెట్టుకొని నీటిని బంద్ చేశారు. ప్రజా ప్రభుత్వం నాయకులు ఏమో ఒక వైపు రైతులను కడుపులో పెట్టుకుంటాం నెత్తిన పెట్టుకుంటామని నీతులు చెబుతున్నారు రైతుల పట్ల మీకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నీటిని వదిలించండి లేదంటే కాంగ్రెస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వమని రైతు డిమాండ్ చేస్తున్నారు.

# కలెక్టరేట్ లో నేడు ప్రజావాణి రద్దు..

**ఖమ్మం:ద** సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు.ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.